RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | శనివారం 4-7-2026 | సంచిక: 13 | సంఖ్య: 278 పేజీలు: 4 | వెల: 5/- | ఎడిటర్: సందీప్ గౌడ్ వి

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక
నేటి ప్రసాదం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు
తెలుగు రాష్ట్రాల్లో
విలేకరులు కావలెను.
అర్హతలు:
- పత్రికారంగంలో ఆసక్తి కలిగి ఉండాలి.
- తెలుగు భాషపై పట్టు ఉండాలి.
- రిపోర్టింగ్ అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.
- స్థానిక సంఘటనలు వెలికితీసే అవగాహనం ఉండాలి.
- సమాజ సేవ చేయగల ఉత్సాహం ఉండాలి.
- అనుభవం లేనివారికి శిక్షణ ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి:
+91 90004 05386



## అప్పుల లెక్కల్లో పొంతన లేదు..

మంత్రి చెప్పింది ఒకటి.. సీఎం చెప్పింది మరొకటి

- రాష్ట్ర అప్పుల విషయంలో కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందన్న హరీశ్ రావు
- సంగారెడ్డిలో జరిగిన అవగాహన సదస్సులో ప్రభుత్వ తీరుపై విమర్శలు
- మంత్రి జూపల్లి లేఖ ప్రకారం అప్పు రూ.1.77 లక్షల కోట్లు అని వెల్లడి
- అసెంబ్లీలో సీఎం చెప్పిన అప్పు రూ.3.45 లక్షల కోట్లు అని గుర్తు చేసిన మాజీ మంత్రి
- ప్రభుత్వ పెద్దల లెక్కల్లోనే తేడాలు ఉన్నాయని ఆరోపణ

## బీఆర్ఎస్ అప్పులు రూ.8.21 లక్షల కోట్లు కాదా?

- అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్
- కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ భారం తగ్గించిందన్న డిప్యూటీ సీఎం
- సింగరేణిని బీఆర్ఎస్ సంక్షోభంలోకి నెట్టిందని విమర్శ




తెలంగాణ అప్పులపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈసారి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటు ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో భారీ అప్పులు చేశారని అన్నారు. అప్పులపై కేసీఆర్, హరీశ్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని భట్టి మండిపడ్డారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న అప్పులు, ఆర్థిక వ్యవహారాలపై వివరాలు వెల్లడించారు. తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్, హరీశ్ రావు ఎదురుదాడి చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో మొత్తం రూ.8.21 లక్షల కోట్ల అప్పులు చేసినట్లు భట్టి తెలిపారు. ఇందులో చెల్లించకుండా వదిలేసిన బకాయిలు కూడా ఉన్నాయని చెప్పారు. పదేళ్ల పాలన అబద్ధాల పునాదులపై సాగిందని విమర్శించారు. ఈ భారీ అప్పులపై మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ అప్పుల కారణంగా రెండున్నరేళ్లలో అసలు, వడ్డీలు కలిపి రూ.2,08,061 కోట్లు చెల్లించాల్సి వచ్చిందని భట్టి చెప్పారు.

- మిగతా 2వ పేజీలో

## జూలై 9న మషద్‌లో జరగనున్న ఖననం

- అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఖమేనీ
- నాలుగు నెలల తర్వాత ప్రారంభమైన అంత్యక్రియలు
- ఇంతకాలం కోల్డ్ స్టోరేజ్‌లో భద్రపరిచిన భౌతికకాయం
- వివిధ నగరాల్లో భారీ స్థాయిలో తుది వీడ్కోలు ఏర్పాట్లు




## దేశంలోనే తొలిసారిగా విమానాన్ని ఈ-వేలం.!

- ఫాల్కన్ స్కామ్‌లో ఈడీ కీలక ముందడుగు
- హాకర్ 800ఎ విమానం రూ.3 కోట్లకు ఈ-వేలం
- బాధితులకు విక్రయ నగదు పంపిణీకి నిర్ణయం
- రూ.792 కోట్ల పోంజీ స్కామ్‌పై దర్యాప్తు కొనసాగుతోంది

2లో




## పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం.. 40 మంది మృతి..

- పాకిస్థాన్‌లో లోయలో పడిపోయిన ప్రయాణికుల బస్సు
- ప్రమాదంలో కనీసం 40 మంది మృతి, 8 మందికి గాయాలు
- బ్రేకులు ఫెయిల్ కావడం, అధిక ప్రయాణికులే కారణం!
- బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా సరిహద్దుల్లో ఘటన

## గూగుల్ కంటే ఇవే ఎక్కువ సంతోషం కలిగించాయి

- గూగుల్ కంటే కుప్పం ప్రాజెక్టులే ఎక్కువ సంతోషాన్నిచ్చాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్య
- కుప్పంలో రూ.9,322 కోట్ల విలువైన 27 పరిశ్రమలకు వర్చువల్‌గా శంకుస్థాపన
- అడిడాస్ షూస్, విమానాల తయారీ వంటి కీలక కంపెనీలతో వేల ఉద్యోగాలకు అవకాశం
- శంకుస్థాపన రోజే ప్రాజెక్టుల ప్రారంభ తేదీలను ప్రకటించిన పారిశ్రామికవేత్తలు
- దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతానని ముఖ్యమంత్రి హామీ



"గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన చేసిన నాటి కంటే, ఇవాళ జరిగిన కార్యక్రమాలతోనే నాకు ఎక్కువ సంతోషంగా ఉంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పం రూపురేఖలను మార్చే భారీ పారిశ్రామిక ప్రగతికి శ్రీకారం చుట్టిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం గుడుపల్లె మండలం పొగురుపల్లిలో "స్వర్ణ కుప్పం.. పెట్టుబడుల వేదిక" పేరుతో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ వేదికపై నుంచి వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో, వేలాది మందికి ఉద్యోగాలు కల్పించే పలు కీలక ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఒకప్పుడు మారుమూల ప్రాంతంగా ఉన్న కుప్పం, ఇప్పుడు అభివృద్ధి కేంద్రంగా

- మిగతా 2వ పేజీలో

## లెక్కలు తప్పైతే రాజీనామా చేస్తా..

- మీరు బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా?
- తెలంగాణ అప్పులపై చర్చకు తాను సిద్ధమన్న జూపల్లి
- సాయంత్రం 5 గంటలకు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు వస్తానన్న మంత్రి
- పాలమూరు పౌరుషమా, కల్వకుంట్ల పౌరుషమా తేల్చుకుందామని సవాల్







## ప్రశ్నిస్తే చంపేస్తారా? జనసైనికులపై ప్రకాశ్ రాజ్ ఫైర్

- యూట్యూబర్ అరెస్ట్‌పై ప్రకాశ్ రాజ్ ఆగ్రహం
- జనసేన తీరుపై తీవ్ర వ్యాఖ్యలు
- జనసేన కార్యకర్తలు గుండాల్లా ప్రవర్తిస్తున్నారంటూ తీవ్ర విమర్శలు
- వారిపై చర్యలు తీసుకోవాలని పవన్, చంద్రబాబులను ట్యాగ్ చేసిన నటుడు
- యూట్యూబర్ ప్రశ్న రావణ్ అరెస్ట్ వ్యవహారంపై వీడియో విడుదల

## జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌తో సీమ దశ మారిపోతుంది

- సున్నపురాళ్లపల్లి వద్ద జేఎస్‌డబ్ల్యూ గ్రీన్ స్టీల్ ప్లాంట్ పనులకు చంద్రబాబు శ్రీకారం
- సీమ దశాబ్దాల కలను నిజం చేస్తూ చారిత్రాత్మక అడుగు వేశామని వ్యాఖ్య
- ఈ ప్రాజెక్టుతో స్థానిక యువతకు వేలాది ఉద్యోగాలు లభిస్తాయని ధీమా
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీని ప్రగతి పథంలో నిలుపుతామన్న లోకేశ్



నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

# దేశంలోనే తొలిసారిగా విమానాన్ని ఈ-వేలం..!

(మొదటి పేజీ తరువాయి)

ఫాల్కన్ పోంజీ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (జుఐ) కీలక పురోగతి సాధించింది. దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఈడీ అధికారులు తాము సీజ్ చేసిన ఒక విమానాన్ని ఈ-వేలం (జు-ూబవ్‌ఱశీఅ) ద్వారా విజయవంతంగా విక్రయించారు. హైదరాబాద్ జోనల్ ఈడీ పరిధిలో జరిగిన ఈ వేలం ప్రక్రియ దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**రూ. 3 కోట్లకు హాకర్ 800ూా విమానం విక్రయం**

ఫాల్కన్ స్కామ్‌లో భాగంగా ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్న 'హాకర్ 800ూా' (ఝుఒనవతీ 800ూా) చార్టర్డ్ విమానాన్ని ఈ-వేలంలో రూ. 3 కోట్లకు విక్రయించారు. అయితే ఈ ప్రైవేట్ విమానం ధర రూ.14 కోట్ల వరకూ ఉంటుందని సమాచారం. అయితే.. జూలై 1న ఎంఎస్‌టీసీ (మీూజ) సంస్థ ద్వారా ఈడీ ఈ ఆక్షన్ ప్రక్రియను నిర్వహించింది. పీఎంఎల్‌ఏ (ూమీూా) అడ్జుడికేటింగ్ అథారిటీ ముందస్తు అనుమతితోనే అధికారులు ఈ విమానాన్ని వేలానికి ఉంచారు. కాగా, ఈ విక్రయం ద్వారా వచ్చిన రూ. 3 కోట్ల మొత్తాన్ని ఈ స్కామ్‌లో నష్టపోయిన బాధిత పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించనున్నట్లు ఈడీ స్పష్టం చేసింది.

**శంషాబాద్ ఎయిర్‌పోర్టులో సీజ్**

ఫాల్కన్ పోంజీ కేసులో ప్రధాన నిందితుడైన అమర్‌దీప్ కుమార్‌కు ఈ చార్టర్డ్ విమానం చెందుతుంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా 2025 మార్చి 7న శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (=+×ూా)లో ఈడీ అధికారులు దీనిని అటాచ్ చేసి, స్వాధీనం చేసుకున్నారు.

**రూ. 792 కోట్ల భారీ మోసం**

నకిలీ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ (ఖీఓనవ ×అజశీఱషవ ఱఱంఎశీబత్‌ఱఅస్త్ర) పేరుతో నిందితులు భారీ మోసానికి తెరలేపారు. అమర్‌దీప్ కుమార్ అండ్ గ్యాంగ్ దాదాపు రూ. 792 కోట్ల మేర బాధితులను నమ్మించి, పెట్టుబడుల పేరుతో మోసం చేసినట్లు ఈడీ తన దర్యాప్తులో గుర్తించింది. ఈ భారీ స్కామ్‌కు సంబంధించి ఈడీ అధికారులు ఇప్పటికే ముగ్గురు కీలక నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో మరిన్ని ఆస్తుల గుర్తింపు, నిధుల మళ్లింపుపై ప్రస్తుతం లోతైన దర్యాప్తు కొనసాగుతోందని ఈడీ వర్గాలు వెల్లడించాయి.

# అప్పుల లెక్కల్లో పొంతన లేదు..

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర అప్పుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని, ప్రభుత్వ పెద్దల మధ్యే లెక్కల్లో పొంతన లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన 'ఎస్ఐఆర్'పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రం చేసిన అప్పు రూ. 1,77,058 కోట్లు అని మంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా తనకు లేఖ రాశారని తెలిపారు. అయితే, ఇదే అంశంపై నాలుగు నెలల క్రితం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం చేసిన అప్పు రూ. 3,45,294 కోట్లు అని చెప్పారని ఆయన గుర్తుచేశారు. ఒకే ప్రభుత్వంలోని మంత్రి ఒక లెక్క, ముఖ్యమంత్రి మరో లెక్క చెప్పడం గందరగోళానికి దారితీస్తోందని హరీశ్ రావు అన్నారు. అప్పుల విషయంలో ప్రభుత్వ పెద్దలు పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ లెక్కల్లో ఏది నిజమో ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# లెక్కలు తప్పైతే రాజీనామా చేస్తా..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. "తెలంగాణ అప్పులపై చర్చకు నేను సిద్ధం. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు సాయంత్రం 5 గంటలకు వస్తా. మరి బీఆర్ఎస్ నేతలు సిద్ధమేనా?" అంటూ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. "ఖబడ్దార్ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు. పాలమూరు పౌరుషమా, కల్వకుంట్ల పౌరుషమా తేల్చుకుందాం రండి" అని ధ్వజమెత్తారు. తన లెక్కలు తప్పు అయితే మంత్రి, ఎమ్మెల్యే పదవులకు తక్షణమే రాజీనామా చేస్తానని, మరి వారి లెక్కలు తప్పైతే రాజీనామా చేస్తారా? బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ రాకపోతే జూపల్లి చెప్పే లెక్కలు నిజమేనని మీడియా ముందు ఒప్పుకోవాలని అన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర అప్పులపై కేటీఆర్, హరీశ్‌రావు ఒక్కొక్కరు ఒక్కో రకమైన అబద్ధపు లెక్కలు చెప్పారని జూపల్లి విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రంపై ఏకంగా రూ.8,21,651 కోట్ల అప్పుల భారం మోపారని ఆయన మండిపడ్డారు. కార్పొరేషన్ల ద్వారా దొంగచాటుగా తెచ్చిన అప్పులను వీరు ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు. తాను ఆత్మగౌరవం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి, వ్యాపారాలు చేసుకుని రాజకీయాల్లోకి వచ్చానని.. పారిపోయే లక్షణం తనకు లేదని, అబద్ధాలు చెప్పే అలవాటు అంతకన్నా లేదని స్పష్టం చేశారు.

# ప్రశ్నిస్తే చంపేస్తారా?
# జనసైనికులపై ప్రకాశ్ రాజ్ ఫైర్

ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, జనసేన పార్టీ కార్యకర్తల తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. యూట్యూబర్ ప్రశాంత్ రావణ్ అరెస్టు వ్యవహారంలో జనసైనికులు వ్యవహరిస్తున్న తీరును తప్పుబడుతూ, "ప్రశ్నించేవాళ్లను చంపేస్తారా ఏంటి? ఇది గుండాయిజం కాదా?" అని నిలదీశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక వీడియో విడుదల చేశారు. జనసేన కార్యకర్తల తీరు రౌడీయిజంలా ఉందని, దీనిపై చర్యలు తీసుకుంటారా? అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను ట్యాగ్ చేస్తూ ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో జనసేన కార్యకర్తలు అతిగా ప్రవర్తిస్తున్నారని, పద్ధతిగా మెలగాలని ప్రకాశ్ రాజ్ హితవు పలికారు. కేసును న్యాయస్థానం చూసుకుంటుందని, దేశం మొత్తం ఈ పరిణామాలను గమనిస్తోందని ఆయన హెచ్చరించారు. పవన్ కల్యాణ్‌పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో యూట్యూబర్ జోసెఫ్ అలియాస్ ప్రశ్న రావణ్‌ను ఏపీ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అరెస్టు అనంతరం ఆయన్ను పిఠాపురానికి తరలించగా, అక్కడ ఒక కేసులో బెయిల్ లభించింది. అయితే, జనసేన కార్యకర్తలు పెట్టిన మరో కేసులో పోలీసులు ఆయన్ను వెంటనే తిరిగి అరెస్టు చేశారు. ఈ క్రమంలో ప్రశాంత్‌ను మచిలీపట్నం తరలించడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలోనే జనసేన కార్యకర్తల తీరును విమర్శిస్తూ ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి.

# గూగుల్ కంటే ఇవే ఎక్కువ సంతోషం కలిగించాయి

(మొదటి పేజీ తరువాయి)

మారుతోందని చంద్రబాబు అన్నారు. మొత్తం రూ.9,322 కోట్ల పెట్టుబడులతో 27 పరిశ్రమలు కుప్పంలో కొలువుదీరనున్నాయని ప్రకటించారు. ఫుట్‌వేర్ నుంచి విమానాల తయారీ వరకు వివిధ రంగాలకు చెందిన ప్రఖ్యాత కంపెనీలు తమ యూనిట్లను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాయి. ఇందులో భాగంగా ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్ అడిడాస్ ఫుట్‌వేర్ తయారీ యూనిట్‌కు సీఎం భూమిపూజ చేశారు. హ్వాసెంగ్ గ్రూప్ ఆధ్వర్యంలో రూ.899 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ పరిశ్రమ ద్వారా ఏకంగా 20,145 మందికి ఉపాధి లభించనుంది. దేశంలోనే తొలి బ్యాటరీ అనోడ్ మెటీరియల్ ప్లాంట్‌కు కుప్పంలో శ్రీకారం చుట్టారు. అథా గ్రూప్ రూ.2,081 కోట్ల భారీ పెట్టుబడితో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేస్తుండగా, దీని ద్వారా 2,600 మందికి ఉద్యోగాలు రానున్నాయి. వియేషన్ రంగంలోనూ కుప్పం తనదైన ముద్ర వేయనుంది. పయనీర్ క్లీన్ యాంప్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.150 కోట్ల పెట్టుబడితో టూ సీటర్ ట్రైనర్ విమానాల తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. దీనివల్ల 1,400 మందికి ఉపాధి దొరుకుతుంది. వీటితో పాటు ఎంఏఎఫ్ క్లోతింగ్ (గార్మెంట్స్), న్యూట్రి ఫీడ్స్ (చికెన్ ప్రాసెసింగ్), ఫామ్ అమినో అగ్రిటెక్ (కర్కుమిన్ ఎక్స్‌ట్రాక్షన్) వంటి అనేక ఇతర పరిశ్రమల నిర్మాణాలకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా పరిశ్రమలకు ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సహకారం అద్భుతంగా ఉందని పారిశ్రామికవేత్తలు ప్రశంసించారు. ప్రభుత్వ ప్రోత్సాహం చూశాక, పనులను మరింత వేగంగా పూర్తి చేయాలనే ఉత్సాహం కలుగుతోందని తెలిపారు. శంకుస్థాపన రోజే ప్రారంభోత్సవ తేదీలను నిర్దేశించుకుని పనిచేయాలని పారిశ్రామికవేత్తలకు సీఎం సూచించగా, వారు వేదికపై నుంచే తమ ప్రాజెక్టుల ప్రారంభ తేదీలను ప్రకటించడం విశేషం. అనంతరం ఆయా కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించిన సీఎం, వారి ఉత్పత్తులు, పనితీరు గురించి ఆరా తీశారు. ఈ సభలో ప్రసంగించిన చంద్రబాబు, కుప్పం ప్రజలు తనను 8వ సారి ఎమ్మెల్యేగా గెలిపించారని, వారి దీవెనలే తనకు శ్రీరామరక్ష అని అన్నారు. "నేను ఎక్కడున్నా నా ఆలోచనలు కుప్పం మీదే ఉంటాయి. దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేయాలన్నది నా కోరిక. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలి, అందులో కుప్పం ముందుండాలి," అని ఆయన ఆకాంక్షించారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన యువతను అందించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అభివృద్ధిని అడ్డుకునే వారి తోకలు కత్తిరిస్తానని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలతో పాటు, ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం, బీసీ, ఓసీ కుటుంబాలకు రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్టు, పరిశ్రమల కోసం విద్యుత్ సబ్‌స్టేషన్లు, హెరిటేజ్ గ్రానైట్ స్టోన్ క్లస్టర్ వంటి పలు అభివృద్ధి పనులకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

# జూలై 9న మషద్‌లో జరగనున్న ఖననం

ఇరాన్ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన నాలుగు నెలల తర్వాత ఆయన అంత్యక్రియల ప్రక్రియ ప్రారంభమైంది. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఫిబ్రవరి 28న ఆయన కన్నుమూయగా, భద్రతా కారణాల దృష్ట్యా ఇప్పటి వరకు పార్థివ దేహాన్ని కోల్డ్ స్టోరేజ్‌లో భద్రపరిచారు. తాజాగా కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రావడంతో, వారం రోజుల పాటు సాగే ఈ అంతిమ యాత్ర కోసం ఇరాన్ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. జూలై 9న ఆయన స్వస్థలమైన మషద్‌లో ఖననం నిర్వహించనున్నారు. ఖమేనీ శవపేటిక శుక్రవారం నాటికి టెహ్రాన్‌లోని గ్రాండ్ మొసల్లా ప్రార్థనా సముదాయానికి చేరుకుంది. మూడు రోజుల పాటు ఇక్కడ ప్రజలు, ఉన్నతాధికారులు, సైనిక సిబ్బంది మరియు విదేశీ ప్రతినిధుల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచుతారు. ఆ తర్వాత పవిత్ర నగరం ఖోమ్‌లోనూ, ఇరాక్‌లోని నజాఫ్, కర్బలాల్లోనూ సంతాప కార్యక్రమాలు నిర్వహించి, చివరగా జూలై 9న మషద్‌లోని ఇమామ్ రెజా పుణ్యక్షేత్రంలో అంత్యక్రియలు పూర్తి చేస్తారు. ఈ కార్యక్రమాల్లో కోట్లాది మంది పాల్గొంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇస్లామిక్ సంప్రదాయాల ప్రకారం మరణించిన వారి శవాన్ని 24 గంటలలోపే ఖననం చేయాలి, అలాగే రసాయనాలతో ఎంబామింగ్ చేయడం కూడా నిషేధం. అయితే, ప్రస్తుత యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ అధినేత ఖమేనీ మృతదేహం విషయంలో మినహాయింపు తీసుకున్నారు. ఆయన పార్థివదేహాన్ని, ఆయన కుటుంబ సభ్యుల మృతదేహాలతో పాటు ఫోరెన్సిక్ మార్చురీలోని రిఫ్రిజిరేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లో (ఫ్రీజింగ్) భద్రపరిచారు. యుద్ధం వంటి అత్యవసర సమయాల్లో ఖననం ఆలస్యం కావడానికి షియా ధార్మిక నియమాల్లో ప్రత్యేక మినహాయింపు ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ అంతిమ యాత్ర ద్వారా దేశ ఐక్యతను, శక్తిని ప్రపంచానికి చాటిచెప్పాలని ఇరాన్ భావిస్తోంది. ప్రజలు ఈ యాత్రలో పెద్దఎత్తున తరలిరావాలని అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, పార్లమెంట్ స్పీకర్ పిలుపునిచ్చారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, చైనా, భారత్ సహా పలు దేశాల ప్రతినిధులు ఈ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా ఖమేనీ వారసుడిగా నియమితులైన నూతన సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఈ కార్యక్రమాలకు దూరంగా ఉండే అవకాశం ఉంది.

## బీఆర్ఎస్ అప్పులు రూ.8.21 లక్షల కోట్లు కాదా?

అయినప్పటికీ సంక్షేమ పథకాలను ఆపలేదన్నారు. అధిక వడ్డీ అప్పులను రీస్ట్రక్చరింగ్ చేయడం వల్ల వార్షిక వడ్డీ భారం రూ.34 వేల కోట్ల నుంచి రూ.11 వేల కోట్లకు తగ్గిందని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో సింగరేణిని సంక్షోభంలోకి నెట్టిందని భట్టి ఆరోపించారు. కొత్త కోల్ బ్లాకులు తీసుకురాలేదని విమర్శించారు. బొగ్గు మాయం ఆరోపణలపై ఇప్పటికే సింగరేణి విజిలెన్స్ విచారణకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. కొత్త కోల్ బ్లాకుల కోసం కేంద్రంతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌తో సీమ దశ మారిపోతుంది

రాయలసీమ ప్రజల దశాబ్దాల కల అయిన కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణంలో మరో చారిత్రాత్మక అడుగు పడిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేశామని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ రూపురేఖలు మారనున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో విజయనగరంలో జేఎస్‌డబ్ల్యూ పారిశ్రామిక పార్కు పనులను కూడా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలోని సున్నపురాళ్లపల్లి వద్ద 2 మిలియన్ టన్నుల సామర్థ్యంతో జేఎస్‌డబ్ల్యూ గ్రీన్ స్టీల్ ప్లాంట్, 350 మెగావాట్ల సామర్థ్యంతో జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ ప్లాంట్ పనులకు ఇవాళ సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టడం తెలిసిందే. దీనిపై లోకేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, రాయలసీమ ప్రాంతం ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నిలపాలన్న కూటమి ప్రజా ప్రభుత్వ ఉక్కు సంకల్పానికి ఈ స్టీల్ ప్లాంట్ నిదర్శనమని లోకేశ్ అభివర్ణించారు.

## పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం.. 40 మంది మృతి..

పాకిస్థాన్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోతైన లోయలో పడిపోవడంతో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సుల సరిహద్దులోని షెరనీ జిల్లాలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న ఈ ప్రయాణికుల బస్సు, దానా సర్ ప్రాంతంలోని పర్వత రహదారిపై ప్రయాణిస్తుండగా ఉదయం 8 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. బస్సులో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం, బ్రేకులు విఫలం కావడం వల్లే ఈ ఘోరం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రమాదకరమైన మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు ఒక్కసారిగా లోయలోకి దూసుకెళ్లింది. ప్రారంభంలో ఈ బస్సు 36 మంది ప్రయాణికులతో బయలుదేరినప్పటికీ, మార్గమధ్యంలో మొరాయించిన మరో వాహనంలోని ప్రయాణికులను కూడా ఎక్కించుకోవడంతో మొత్తం ప్రయాణికుల సంఖ్య 48కి చేరింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే '1122' అత్యవసర సిబ్బంది, స్థానిక అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# అమరావతి పేరుతో చేస్తున్న అప్పుల భారం చివరకు ప్రజలపైనే పడుతుంది: సజ్జల

రాజధాని అమరావతి అభివృద్ధి పేరుతో కూటమి ప్రభుత్వం భారీ అప్పులు చేస్తోందని... ఈ భారం చివరికి రాష్ట్ర ప్రజల నెత్తినే పడబోతోందని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా ధనంతో చేపట్టే ప్రతి ప్రాజెక్టుపై పారదర్శకత ఉండాలని అన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ప్రజల తరఫున ప్రశ్నించే హక్కు ప్రధాన ప్రతిపక్షంగా తమకు ఉందని ఆయన స్పష్టం చేశారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు తిరిగి ఇవ్వాల్సిన ప్లాట్లను అభివృద్ధి చేయాల్సి ఉండగా... ప్రభుత్వం మాత్రం రైతులను చివరి ప్రాధాన్యతగా చూస్తోందని ఆరోపించారు. అమరావతిలో ఒక్క చదరపు అడుగు నిర్మాణానికి ఏకంగా రూ.20 వేల వరకు ఖర్చు చేస్తున్నారని... దీనిపై తాము సందేహాలు వ్యక్తం చేస్తే అధికార పక్షం సమాధానం చెప్పలేక వ్యక్తిగత విమర్శలకు దిగుతోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సుమారు రూ.47 వేల కోట్ల వరకు అప్పులు తీసుకువచ్చిందని సజ్జల వెల్లడించారు. అంత భారీ నిధులను రాజధాని హంగులకే తగలేయకుండా... మచిలీపట్నం పోర్టు, కొత్త మెడికల్ కళాశాలలు, హంద్రీ-నీవా సుజల స్రవంతి, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ వంటి కీలక పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం చేకూరేదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయిందని... ఇలాంటి తరుణంలో రాజధాని కోసం మరో రూ.2 లక్షల కోట్ల అదనపు భారం మోపితే సామాన్యుడి పరిస్థితి ఏమవుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో 40 శాతం మంది ప్రజలు ఓటు వేసిన బలమైన పార్టీగా వైసీపీ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తూనే ఉంటుందని చెప్పారు.





## విరిగిన విద్యుత్ స్తంభం.. ప్రమాదం పొంచి ఉన్నా అధికారుల నిర్లక్ష్యం

### బొంతపల్లి కమాన్ వద్ద తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్

### పలుమార్లు సమాచారం ఇచ్చినా స్పందించడం లేదని కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి ఆగ్రహం

**గుమ్మడిదల జూలై 3(నేటి ప్రస్థానం):** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి కమాన్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్ స్తంభం విరిగి సమీపంలోని రేకులపై ఒరిగి ప్రమాదకర స్థితిలో ఉన్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. సంబంధిత ఏఈ, ఏడీఈలకు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకముందే పరిస్థితిని గుర్తించి విరిగిన విద్యుత్ స్తంభాన్ని వెంటనే తొలగించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు. ప్రమాదం సంభవించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి కోరారు.

## ఘట్కేసర్ వద్ద రైలుకిందపడి దంపతుల ఆత్మహత్య

### వరంగల్ జిల్లా పాపయ్యపేట దంపతులుగా గుర్తింపు

హైదరాబాద్: మేడ్చల్ జిల్లాలోని ఘట్కేసర్ సమీపంలో రైలు కిందపడి దంపతులు మృతిచెందిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. గురువారం రాత్రి ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. మృతులు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన రవికుమార్, శిరీషగా గుర్తించారు. ఘట్కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఘట్కేసర్–బీబీనగర్ రైల్వే మార్గంలో రైలు కిందపడి దంపతులు మృతిచెందారు. విషయం తెలిసిన వెంటనే జీఆర్పీ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వీరి మృతికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. దంపతుల మృతి సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు. రవికుమార్, శిరీష మృతితో పాపయ్యపేట గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## అద్దెగదిలో యువతి అనుమానాస్పద మృతి

### యువతితో కలిసి వచ్చిన ఫారూఖ్ అనే వ్యక్తి అరెస్ట్

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్: నగరంలోని లంగర్‌హౌస్ పరిధిలో ఓ యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. మృతురాలిని రేణుక(26)గా పోలీసులు గుర్తించారు. హోటల్ గ్రాండ్ లాడ్జ్‌లో సదరు యువతి ఫ్యాన్‌కు ఉరివేసుకున్న స్థితిలో కనిపించినట్లు తెలిపారు. ఫారూఖ్ అనే వ్యక్తితో కలిసి రేణుక హోటల్‌లో గది బుక్ చేసుకుంది. అనంతరం ఫారూఖ్ బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి రేణుక ఫ్యాన్‌కు ఉరివేసుకున్న స్థితిలో కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. అయితే.. ఇది ఆత్మహత్య కాదని, తమ కుమార్తెను హత్య చేశారని యువతి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న లంగర్‌హౌస్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఫారూఖ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. యువతిది హత్యా, ఆత్మహత్యా అనే దానిపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన లంగర్‌హౌస్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కరాటే శిక్షణ.. ఆత్మరక్షణ..!

### దాడులను ఎదుర్కొనేందుకు ఒంటిపై వస్తువులే ఆయుధాలు

### మానసిక స్థైర్యమే ప్రమాదాల నుంచి సమయస్ఫూర్తి, తెగువ చూపిస్తే రక్షణ

### యువతులలో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు కరాటేలో ఉచిత శిక్షణ

### నెలల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్లు

### ప్రత్యేక శిక్షకులతో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం సమయంలో శిక్షణ

### సద్వినియోగం చేసుకుంటున్న చిన్నారులు, యువతులు




**మేడ్చల్ 3 (నేటి ప్రస్థానం) :** పాలిచ్చే తల్లి పాలించే రోజు వచ్చినా... అన్ని రంగాల్లో మహిళలు సాధికారిత సాధిస్తున్నా... మహిళలపై జరుగుతున్న దాడుల్లో మాత్రం ఏ మార్పు రావట్లేదు. లైంగిక, శారీరక, మానసిక వేధింపులు ఏమాత్రం తగ్గడం లేదు. పసికందు నుంచి పండు ముసలి దాకా వయోభేదం లేకుండా ప్రతి స్త్రీ ఏదో ఓ చోట నిత్యం వేధింపులకు తప్పిస్తుంది గురవుతూనే ఉంది. ఇప్పుడు దాడులకు సైతం తెగిస్తున్న దుండగుల చేతిలో బలవుతూనే ఉన్నారు ఆడపడుచులు. అయితే ఇలాంటి వేధింపుల నుంచి తప్పించుకునే శక్తి వారిలోనే ఉంది. మహిళ శారీరకంగా అబలే అయినా మానసికంగా సబలేలి మహిళలకు కరాటే ఆత్మరక్షణ సాధనం. కరాటే ఎందుకనే మాటలు పట్టించుకోవద్దు. మారుతున్న సమాజంతో పాటు పెరుగుతున్న దాడుల నుంచి తనకు తాను కాపాడుకునే మార్గాన్ని కరాటే శిక్షణలో శిక్షణ ఇచ్చే మాస్టర్లు నేర్పిస్తారు. ఈ కరాటే శిక్షణ ద్వారా దాడి చేసే వ్యక్తిపై దాడికి గురయ్యే చిన్నారులు, యువతులు, మహిళలు తమ కాళ్లను, చేతి వేళ్లను ఉపయోగించే ఎదుటి వ్యక్తిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకోవచ్చు.

**శక్తి లేదనే ఆలోచన మనసులో బలంగా ముద్రపడటం :**

ఎదుటి వ్యక్తి దాడి చేస్తున్నాడనే విషయం తెలియగానే వి నిచ్చేష్టుల వుతారు మహిళలు. దానికి కారణం మాకు ఎదురించే శక్తి లేదనే ఆలోచన మనసులో బలంగా ముద్రపడటం. అయితే పురుషులు శారీ రకంగా బలవంతులైనప్పటికీ మానసికంగా మాత్రం మహిళలే బలవంతులు. క్షణాల్లో నిర్ణయం తీసుకునే సామర్థ్యం కూడా స్త్రీలతో ఎక్కువ ఉంటుందంటారు. నిపుణులు దుండగుల దాడి నుంచి తమను తాము రక్షించుకునేందుకు కరాటే నేర్చుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రమాదం నుంచి బయట పడేసే మార్గాలు :**

యువతులు, మహిళలు పనిచేసే కార్యాలయానికో, కాలేజీకి వెళ్లే సమయంలోనో దుండగులు వారిపై దాడికి తెగబడుతుంటారు. ఇలాంటి సమయంలో చాలామంది మహిళలు భయంతో కళ్ళు మూసుకుంటారు. ఇదే ప్రధాన సమస్య. ప్రత్యర్థి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ఏదో ఓ విధంగా తప్పించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు చేతిలో ఉ న్న వస్తువుల్ని ఆయుధంగా వాడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అగంతకుడు ముందు పిలిచినప్పుడు.. ఎదుర్కొనేందుకు ఏ ఆయుధం అక్కర్లేదు.. మీ ఒంటిపై ఉన్న వస్త్రమే మీ కరవాలం.. మీ బల్లపై ఉ న్న పెన్ను... తలలో ఉన్న పిన్నులు చేతిలో కత్తులు... చేతిలో ఉన్న గొడుగు, చేతి గోర్లు, గాజులు సైతం పదునైన ఆయుధాలు. ఈ ఆయుధాల తోడుతోపాటు మీరు కరాటే శిక్షణ తీసుకుంటే మీపై, మీ తోటి స్నేహితులు, చిన్నారులు, మహిళలపై దాడులు జరగకుండా నిలువరించవచ్చు.



# కట్టు కాలువ పునరుద్ధరణతో రైతులకు ఊరట

### ఎలక చెరువుకు నీటి ప్రవాహం పునరుద్ధరణకు చర్యలు

### సొంత నిధులతో పనులు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్

**గుమ్మడిదల జూలై 3 ( నేటి ప్రస్థానం ):** సాగునీటి వనరుల పరిరక్షణతో పాటు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ కట్టు కాలువ పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. పోతనకుంట చెరువు నుంచి ఎలక చెరువుకు పొలాల మధ్యుగా వెళ్లే కట్టు కాలువ దెబ్బతినడంతో రెండు చెరువుల మధ్య నీటి ప్రవాహం నిలిచిపోయి, ఆయకట్టు భూములకు సాగునీటి సరఫరా నిలిచిపోయిందని రైతులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన చైర్మన్ కుమార్ గౌడ్ సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి, ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా తన సొంత నిధులతో యంత్రాల సహాయంతో కాలువ పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారు. నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా కాలువను శుభ్రం చేయడంతో పాటు గట్లు బలపడేలా చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మాట్లాడుతూ, వ్యవసాయానికి చెరువులు, కట్టు కాలువలు జీవనాధారమని, వాటి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నీటి వనరులను కాపాడితేనే భవిష్యత్ తరాలకు సాగునీటి కొరత లేకుండా ఉంటుందని పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటామని, గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి వనరుల అభివృద్ధికి దశలవారీగా మరిన్ని పనులు చేపడతామని స్పష్టం చేశారు. కట్టు కాలువ పునరుద్ధరణ పనులు ప్రారంభం కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులు పూర్తయిన అనంతరం ఎలక చెరువుకు నీటి ప్రవాహం పునరుద్ధరించబడటంతో పాటు ఆయకట్టు భూములకు సాగునీటి సరఫరా మెరుగుపడి రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# కనుల పండుగగా శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం





మేడ్చల్ : సైబరాబాద్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్ కిష్టాపూర్ – పూడూర్ డివిజన్ కిష్టాపూర్ అర్చన కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కనుల పండుగగా జరుగుతుంది. శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా చండి ఉపాసకులు బ్రహ్మశ్రీ సంజయ శర్మ వైదిక బృందంతో శుక్రవారం ఉదయం మహాగణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం, పంచగవ్య సంస్కారం, రక్షాబంధనం ఆచార్యాది రుత్విక్ వరణం, అంకురార్పణ యాగశాల ప్రవేశం, అఖండదీప స్థాపన, చతుషష్ఠి యోగిని సహిత వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ సర్వతోభద్ర మండప దేవత కలశస్థాపన పూజ యంత్రాభిషేకం మహిళచే కుంకుమార్చన, అగ్నిప్రతిష్ఠ గణపతిహోమం మూలమంత్రహోమాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కుంకుమార్చనలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. సాయంత్రం 4 నుండి స్థాపిత దేవత హవనం సూక్త, ప్రతిష్టాంగా హోమాలు రుద్రహోమము భక్తులచే ప్రతిష్ఠ విగ్రహాలకు జలాదివాసం హారతి మంత్రపుష్పం, తీర్థ, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# లెక్కలు తప్పైతే రాజీనామా చేస్తా.. మీరు బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా?: జూపల్లి

## తెలంగాణ అప్పులపై చర్చకు తాను సిద్ధమన్న జూపల్లి


## సాయంత్రం 5 గంటలకు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు వస్తానన్న మంత్రి

## పాలమూరు పౌరుషమా, కల్వకుంట్ల పౌరుషమా తేల్చుకుందామని సవాల్

తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. "తెలంగాణ అప్పులపై చర్చకు నేను సిద్ధం. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు సాయంత్రం 5 గంటలకు వస్తా. మరి బీఆర్ఎస్ నేతలు సిద్ధమేనా?" అంటూ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. "ఖబడ్దార్ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు. పాలమూరు పౌరుషమా, కల్వకుంట్ల పౌరుషమా తేల్చుకుందాం రండి" అని ధ్వజమెత్తారు. తన లెక్కలు తప్పు అయితే మంత్రి, ఎమ్మెల్యే పదవులకు తక్షణమే రాజీనామా చేస్తానని, మరి వారి లెక్కలు తప్పైతే రాజీనామా చేస్తారా? బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా?



అని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ రాకపోతే జూపల్లి చెప్పే లెక్కలు నిజమేనని మీడియా ముందు ఒప్పుకోవాలని అన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర అప్పులపై కేటీఆర్, హరీశ్‌రావు ఒక్కొక్కరు ఒక్కో రకమైన అబద్ధపు లెక్కలు చెప్పారని జూపల్లి విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రంపై ఏకంగా రూ.8,21,651 కోట్ల అప్పుల భారం మోపారని ఆయన మండిపడ్డారు. కార్పొరేషన్ల ద్వారా దొంగచాటుగా తెచ్చిన అప్పులను వీరు ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు. తాను ఆత్మగౌరవం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి, వ్యాపారాలు చేసుకుని రాజకీయాల్లోకి వచ్చానని.. పారిపోయే లక్షణం తనకు లేదని, అబద్ధాలు చెప్పే అలవాటు అంతకన్నా లేదని స్పష్టం చేశారు.



## ప్రీ-ప్రైమరీ విద్య చిన్నారి జీవితానికి బలమైన పునాది : ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

రామగిరి, జూలై 03 : నల్లగొండ జిల్లా చర్లపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్ చర్లపల్లి పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు డి.వి.ఎస్.ఫణికుమార్ ఆధ్వర్యంలో ప్రీ-ప్రైమరీ విద్యార్థుల అక్షరాభ్యాస కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రీ-ప్రైమరీ విద్య చిన్నారి జీవితానికి బలమైన పునాది అన్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో చదువుపై ఆసక్తి, క్రమశిక్షణ, మంచి అలవాట్లు, నైతిక విలువలు పెంపొందించడం ద్వారా వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి తీసుకురాకుండా వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రేమ, ఓర్పు, అంకితభావంతో బోధిస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పి.ఆర్.టి.యు నాయకత్వాన్ని ఆయన అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన విద్యను అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అరుంధతి, పి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు నారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జానారెడ్డి, స్థానిక కార్పొరేటర్ దొడ్డి రమేష్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో దారుణం

## ఫ్రెండ్‌తో వీడియో కాల్ మాట్లాడుతూనే మహిళ ఆత్మహత్య

## హైదరాబాద్ హోటల్‌లో వివాహిత ఆత్మహత్య కలకలం

## స్నేహితురాలితో వీడియో కాల్ మాట్లాడుతూనే బలవన్మరణం

## మరో వ్యక్తితో కలిసి హోటల్‌లో గది తీసుకున్న మహిళ

## ఇది ఆత్మహత్య కాదు హత్యేనని కుటుంబ సభ్యుల ఆరోపణ

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్ నగరంలో తీవ్ర కలకలం రేపిన ఘటనలో, 26 ఏళ్ల వివాహిత హోటల్ గదిలో ఉరేసుకుని ప్రాణాలు తీసుకుంది. స్నేహితురాలితో వీడియో కాల్‌లో మాట్లాడుతూనే ఆమె ఈ అఘాయిత్యానికి పాల్పడటం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సంఘటన శుక్రవారం తెల్లవారుజామున లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ హోటల్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, అల్వాల్‌కు చెందిన రేణుక (26) అనే వివాహితకు ఒక బిడ్డ ఉంది. ఆమె గోల్కొండ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తితో కలిసి హోటల్‌లో గది తీసుకుంది. అతనికి కూడా వివాహమై ముగ్గురు పిల్లలు ఉన్నారు. గురువారం రాత్రి తాను ఒక వేడుకకు వెళుతున్నానని ఆ వ్యక్తి చెప్పి హోటల్ నుంచి బయటకు వెళ్లాడు. ఒంటరిగా ఉన్న రేణుక, శుక్రవారం తెల్లవారుజామున 12:30 గంటల ప్రాంతంలో తన స్నేహితురాలికి వీడియో కాల్ చేసింది. తన పుట్టినరోజు రాబోతోందని చెబుతూ, "నీకోసం నా దగ్గర బర్త్‌డే గిఫ్ట్ ఉంది" అని చెప్పి కెమెరా ఆన్‌లో ఉండగానే ఉరేసుకుంది. ఈ దృశ్యం చూసి దిగ్భ్రాంతికి గురైన స్నేహితురాలు వెంటనే హోటల్ సిబ్బందికి సమాచారం



అందించగా, వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న లంగర్‌హౌస్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే, ఇది ఆత్మహత్య కాదని, తమ కుమార్తెను హత్య చేశారని రేణుక కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. రేణుకతో పాటు గది తీసుకున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్, రేణుక మొబైల్ ఫోన్‌ను పరిశీలిస్తున్నామని, పోస్టుమార్టం నివేదిక వస్తేనే మృతికి గల అసలు కారణాలు తెలుస్తాయని అధికారులు వెల్లడించారు.



## సినీ నిర్మాతను మోసం చేసిన షబ్బీర్ అలీ అల్లుడు.. కేసు నమోదు

### నిర్మాత అనీశ్ రెడ్డిని రూ. 50 లక్షలకు మోసం చేసిన మోసిన్ ఖాన్

### మాజీ పోలీస్ కమిషనర్ ఏకే ఖాన్ కుమారుడే మోసిన్

### జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనీశ్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షబ్బీర్ అలీ అల్లుడు, హైదరాబాద్ మాజీ పోలీస్ కమిషనర్ ఏకే ఖాన్ కుమారుడైన మోసిన్ ఖాన్‌పై హైదరాబాద్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. రూ.50 లక్షలు మోసం చేశారంటూ టాలీవుడ్ సినీ నిర్మాత వెంకట అనీశ్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్‌లోని మణికొండ ప్రాంతానికి చెందిన నిర్మాత వెంకట అనీశ్ రెడ్డి ప్రస్తుతం 'మహారాగ్ని' అనే సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఆయన ఫైనాన్షియర్ల కోసం అన్వేషిస్తున్న తరుణంలో మోసిన్ ఖాన్, తబ్రేజ్ అనే వ్యక్తులు పరిచయమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని 'సన్‌లైట్' కార్యాలయంలో జరిగిన భేటీలో... తాము సినిమాకు అవసరమైన ఫైనాన్స్ సమకూరుస్తామని నమ్మబలికారు. అయితే, ఆ ఫైనాన్స్ ఇప్పించాలంటే తమకు ముందుగా రూ.50 లక్షలు కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారి మాటలను నిజమని నమ్మిన అనీశ్ రెడ్డి అడిగిన మొత్తాన్ని చెల్లించారు. డబ్బులు తీసుకున్న తర్వాత రోజులు గడుస్తున్నా మోసిన్ ఖాన్, తబ్రేజ్ ల నుండి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో మోసపోయానని గ్రహించిన అనీశ్ రెడ్డి... జూబ్లీహిల్స్ సన్‌లైట్ ఆఫీస్‌కు వెళ్లి తన డబ్బులు తిరిగి ఇవ్వాలని నిలదీశారు. ఆ సమయంలో వారు డబ్బులు ఇవ్వకపోగా, బౌన్సర్లతో అనీష్‌పై భౌతిక దాడి చేయించి అక్కడి నుంచి గెంటివేశారు. ఈ ఘటనపై బాధితుడు అనీశ్ రెడ్డి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## ఎలినినో ప్రభావంపై ముందుచూపు లేని రేవంత్ సర్కార్..

### తెలంగాణ ప్రజలకు ఇక గడ్డుకాలమే : మాజీ ఎంపీ బోయినపల్లి



హైదరాబాద్ : ముంచుకొస్తున్న ఎలినినో ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్‌కు చీమకుట్టినట్లయినే లేదని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన స్పందించకపోతే రాష్ట్ర ప్రజలకు తీవ్ర గడ్డు పరిస్థితులే ఎదుర్కొనవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమయంలో రిజర్వాయర్లను నీటితో నింపుకోవడం, పొదుపుగా నీటి వాడకంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. సీడబ్ల్యూసీ నివేదికల ప్రకారం మేడిగడ్డ నుంచి సముద్రంలోకి ప్రతిరోజు టీఎంసీ నీరు సముద్రంలో కలసి పోతుందని వెల్లడించారు. గడిచిన నెలరోజుల్లో పది టీఎంసీల నీరు సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగా సముద్రంలో కలిసిపోయిందని పేర్కొన్నారు. కుంగిన మేడిగడ్డకు మరమ్మతులు చేపట్టక జాప్యం చేస్తు గోదావరి నీటిని సముద్రంపాలు చేస్తున్నారని విమర్శించారు. వచ్చే వేసవికాలంలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొనే ప్రమాదముందని స్వయాన వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మరమ్మతులు చేపడితే కేసీఆర్‌కు పేరు వస్తుందన్న కుట్రతో ఆయన మేడిగడ్డను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు ఏకైక జీవనాధారమని , దానిపై దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా కరీంనగర్, వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు సీతక్క, కొండ సురేఖ, శ్రీదర్‌బాబు, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్ ముఖ్యమంత్రి వద్ద కాళేశ్వరం మరమ్మతులపై ఎందుకు సీఎంను ప్రశ్నించడం లేదని అన్నారు.

## బంగారం లాక్కొని మహిళను బావిలో తోసేసిన దుండగుడు: రోజంతా బావిలోనే బాధితురాలు

హైదరాబాద్ :కరీంనగర్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. కూలీ పని ఇప్పిస్తానని తీసుకెళ్లి బంగారం లాక్కుని మహిళను దుండగుడు బావిలో తోసేసి పారిపోయాడు. 21 గంటలు బావిలోనే ఉండి, ప్రాణాలతో మహిళ బయటపడింది. వివరాల్లోకి వెళ్తే..కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కిసాన్ నగర్‌కు చెందిన గంగాధర లక్ష్మి(55) అనే మహిళ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. ఎప్పటిలాగే లక్ష్మిని ఆమె కొడుకు సందీప్ కూలి అడ్డ వద్ద దిగబెట్టి వెళ్లిపోయాడు. ఈ క్రమంలో కూలీ పని ఉందని ఆమెతో ఒప్పందం చేసుకున్న గుర్తు తెలియని దుండగుడు నుస్తులాపూర్ గ్రామ శివారుకు తీసుకెళ్లి మహిళ వద్ద ఉన్న అర తులం బంగారం, 4వేల నగదు లాక్కుని బావిలో తోసేశాడు. మహిళ బావిలో ఉన్న తాడు పట్టుకుని పైకి రావడం గమనించిన దుండగుడు తాడును కోసేసి వెళ్లిపోయాడు. లక్ష్మి బావిలో ఈదుకుంటూ, మోటారుకున్న పైపును పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నది. రాత్రి అవుతున్నా తల్లి ఇంటికి రాకపోవడంతో ఆమె కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సెల్‌ఫోన్ లొకేషన్ ఆధారంగా నుస్తులాపూర్ గ్రామం అంతా గాలించినా మహిళ లభించని ఆచూకీ లభించలేదు. మరుసటి రోజు ఉదయం 7 గంటలకు బావి దగ్గరికి వెళ్లిన భూ యజమానికి బావిలో నుంచి కేకలు వినిపించడడంతో గ్రామస్తుల సహకారంతో లక్ష్మిని బయటకు తీశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## సవాల్ విసరడం, పారిపోవడం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్యా : మాజీ మంత్రి వేముల ప్రశాంత్

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసరడం, పారిపోవడం వెన్నతో పెట్టిన విద్యా అని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరి తోక ముడిచిన కాంగ్రెస్ మంత్రుల ( జశీఅస్త్రతీవంం వీఱఅఱరవతీం ) డొల్లతనం బయటపడిందని , మంత్రులు పోలీసులను అడ్డంపెట్టుకొని పారిపోయారని ఆరోపించారు. గతంలో సవాల్ చేసిన రేవంత్ రెడ్డి ప్రెస్‌క్లబ్‌ను కల్లు కాంపౌండ్‌తో పోల్చి పారిపోగా , కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి మూడు నెలల్లోనే మల్కాజీగిరి ఎంపీగా పోటీ చేశారని ఎద్దేవా చేశారు. ఉద్యమం జరిగినప్పుడు గుర్తుకు రాని గన్‌పార్క్ కాంగ్రెస్ మంత్రులకు ఇప్పుడు గుర్తొచ్చిందా ? అంటు ప్రశ్నించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రులు అహంకారంతో మాట్లాడుతున్నారని ఆరోపించారు



.ప్రభుత్వం వద్ద సమాధానం లేనప్పుడే ప్రతిపక్ష నాయకులను అరెస్టులు చేస్తారని మండిపడ్డారు. ఏదేని సమస్యపై రేవంత్ రెడ్డి డిఫెన్స్ లో పడగానే బండి సంజయ్ తెరపైకి వస్తాడని, బండి సంజయ్ డిఫెన్స్ లో పడగానే ముఖ్యమంత్రి తెరపైకి వస్తాడని విమర్శించారు. అమృత్ టెండర్ లో ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి కుంభకోణంపై కేంద్రానికి లేఖ రాస్తే చర్యలు ఎందుకు తీసుకోలేదని వేముల ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణం జరిగిందని కేంద్రానికి లేఖ రాస్తే ఇంతవరకు చర్యలే లేవని అన్నారు. కేటీఆర్ హరీష్ రావు సెగకు మంత్రులు ఒక్కొక్కరు బయటకు వస్తున్నారని, .ఇక ముందు ఇలాంటివి చాలా జరుగుతాయని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలతో సింగరేణిలో బొగ్గు మాయం పై మంత్రి భట్టి విజిలెన్స్ విచారణకు ఆదేశించారని వెల్లడించారు.

## చెన్నూరులో గురుకుల విద్యార్థి అదృశ్యం

మంచిర్యాల జిల్లాలో విద్యార్థి అదృశ్యం కలకలం రేపింది. చెన్నూరు పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి దుర్గం హర్ష కనిపించకుండాపోయాడు. గురువారం మధ్యాహ్నం నుంచి అతను కనిపించడం లేదని బాలుడి తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం తెలపడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. చెన్నూరు మండలం గంగారం గ్రామానికి చెందిన దుర్గం హరికిషన్, మమత దంపతుల కుమారుడు దుర్గం హర్ష గత మూడేళ్లుగా మహాత్మా జ్యోతిబాపూలే గురుకులంలో చదువుతున్నాడు.


EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALIKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAI, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/